క్లుప్తంగా

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నర్సాపూర్: విశ్వ బ్రాహ్మణ విశ్వ కర్మల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి కృపాచారి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇటీవల 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని చెప్పారు. కాగా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ కులంలో కమ్మరి, వడ్రంగి, కంచరి, శిల్పి, అవుసుల కులస్తులు ఉంటారని వివరిస్తూ తమను ప్రభుత్వం విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. యంత్రాలు వచ్చినప్పటి నుంచి తమ కులస్తుల కుల వృత్తి అంతంతగానే సాగుతుందన్నారు.

మౌలిక వసతులు కల్పించండి

చిలప్‌చెడ్(నర్సాపూర్): గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎలాంటి లోటు లేకుండా చూడాలని ఎంపీడీఓ ఆనంద్ అన్నారు. మండల కేంద్రం చిలప్‌చెడ్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుద్ధ్యం, తాగు నీటి సౌకర్యం వందశాతం ఉండేలా చూడలన్నారు. క్యాదర్శులు ప్రతీరోజు గంట సమయం గ్రామంలో పర్యటించాలన్నారు. వారంలో మూడు రోజులు తప్పనిసరిగా చెత్త సేకరణ జరగాలన్నారు. ఒక రోజు డ్రైడే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్యాంకుమార్, ఎంపీఓ శరత్‌రెడ్డి, ఈసీ భగవాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీకాలతో పశువులు భద్రం



టీకాలు వేస్తున్న ఎంపీటీసీల ఫోరమ్ వాణి

టేక్మాల్(మెదక్): గాలికుంటు వ్యాధి నివారణ టీకాలతోనే పశువులు ఆరోగ్యంగా ఉంటాయని పశు వైద్యాధికారి రమేశ్ తెలిపారు. శుక్రవారం టేక్మాల్‌లో ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షురాలు నిమ్మ వాణి ఆధ్వర్యంలో టీకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీజన్ల వ్యాధులు రాకుండా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ఇప్పించాలన్నారు. ఇందులో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్, జూనియర్ పశువైద్యాధికారి హనుమంత్, సిబ్బంది శ్యామల, కృష్ణ, రవీందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న చైర్మన్ చంద్రం

రామాయంపేట(మెదక్): పట్టణంలోని సహకార సంఘం పరిధిలోని దంతేపల్లి తండాకు చెందిన మెగావత్ చందర్‌కు మంజూరైన కోళ్ల ఫారం లోన్‌కు సంబంధించి రూ. ఎనిమిది లక్షల చెక్కును సంఘం చైర్మన్ బాదె చంద్రం అందజేశారు. ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చెక్కు అందజేశారు. కార్యక్రమంలో సీఈఓ నర్సింలు, కార్యదర్శి శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

వేతనాలు ఇవ్వండి



మాట్లాడుతున్న నవాతు సురేశ్

చేగుంట(తూప్రాన్): సమగ్రశిక్ష అభియాన్‌లో పని చేస్తున్న సిబ్బందికి వేతనాలు అందించాలని తపస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాతు సురేశ్ అన్నారు. చేగుంటలో శుక్రవారం ఆయన సమావేశంలో మాట్లాడుతూ.. విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేసే ఎంఐఎస్‌లు, సీఆర్పీలు, కంప్యూటర్ ఆపరేటర్‌లు, ఐఈఆర్పీలు, పీటీఐలు, మెసెంజర్లకు నెలనెల వేతనాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వీరికి మినిమం పేటైంస్కేలు అమలు చేసి నెల నెల వేతనాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, మండలాధ్యక్షుడు రావుల వెంకటేశ్, సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగుల సంఘం మండల కార్యవర్గ సభ్యులు రమేశ్, ప్రవీణ్, నవీన, బాలాగౌడ్ ఉన్నారు.

వైభవంగా పెద్దమ్మకు బోనాలు

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి బోనాలను ఊరేగించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట



నర్సాపూర్ రూరల్: నారాయణపూర్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న రాజిరెడ్డి

కొల్చారం(నర్సాపూర్): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి పెద్ద పీట వేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు అప్పాజీపల్లి, చిన్న ఘనాపూర్, కిష్టాపూర్, రంగంపేట, పోతంశెట్టిపల్లి, వరిగుంతం గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డితో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా ప్రజాపాలన అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు చేయడంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండ సురేఖ, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ చొరవ తీసుకోవడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మండలాధ్యక్షుడు మల్లేశంగౌడ్, ఉపాధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు శేఖర్, పార్టీల గ్రామ అధ్యక్షులు కృష్ణ, మల్లేశం, అశోక్, వెంకట్ గౌడ్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

నర్సాపూర్ రూరల్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండలంలోని నారాయణపూర్, లింగాపూర్ గ్రామాల్లో సీసీ రోడ్ల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సీసీ రోడ్ల ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి, లింగాపూర్ ఎంపీటీసీ శ్రీనివాస్ గుప్తా, పార్టీ మండలాధ్యక్షుడు మల్లేశ్, నారాయణపూర్ మాజీ సర్పంచ్ శ్రీరాములు గౌడ్, హెచ్.నరేందర్ రెడ్డి, సురేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ పనులకు భూమిపూజ

వెల్దుర్తి(తూప్రాన్): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి గ్రామస్థాయిలో సుపరిపాలన అందిస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మాసాయిపేట మండలంలోని బొమ్మారం, నాగ్సాన్‌పల్లి గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆయన భూమిపూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, యాదవరెడ్డి, నాగరాజు, ఎల్లం, భిక్షపతి, బాచి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నిజాంపేట(మెదక్): ఖాసీంపూర్‌లో ..

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని ఖాసీంపూర్ తండా గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పనుల్లో భాగంగా శుక్రవారం సీసీ రోడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ మేరకు గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణానికి జాతీయ ఉపాధి హామీ నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి కోసం నిధులకు కృషి చేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధరావత్ విఠల్, గుగ్‌లోత్ గోపాల్, లౌద్య రామచంద్ర, బాబు, మోతీరాం, గుగ్‌లోత్ లచ్చిరాం, సేవా, మోహన్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు భయం వీడాలి



సోమక్కపేట్ లో విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇస్తున్న నోడల్ అధికారి విఠల్



హవేళిఘణాపూర్(మెదక్): మాట్లాడుతున్న డీఈఓ రాధాకిషన్

చిలప్‌చెడ్(నర్సాపూర్): విద్యార్థులు పరీక్షా కేంద్రంలో ఎలాంటి టెన్షన్, భయం లేకుండా, ప్రశాంతంగా ఉండాలని నోడల్ అధికారి, హెచ్‌ఎం విఠల్ అన్నారు, శుక్రవారం ఆయన మండల పరిధిలోని సోమక్కపేట్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు హాల్‌టికెట్లతో పాటు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది శ్రీకాంత్‌శర్మ, శ్యాంసుందర్, లక్ష్మీనారాయణ చారి, భానుకిరణ్ పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

హవేళిఘణాపూర్(మెదక్): విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని డీఈఓ రాధాకిషన్ అన్నారు. మెదక్ మండల పరిధిలోని మాచవరం జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో నీలకంఠం, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

కొప్పులపల్లి ఉన్నత పాఠశాలలో..

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలంలోని కొప్పులపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు జీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ నెల 18 నుంచి ప్రారంభంకానున్న వార్షిక పరీక్షల్లో మెరుగైన జీపీఏ సాధించాలని పలువురు వక్తలు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి శ్రీనివాస్, హెచ్‌ఎం శ్రీనివాసచారి, కృష్ణకాంత్, వెంకటేశ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

ముస్లాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో..

అల్లాదుర్గం(మెదక్): మండల పరిధిలోని ముస్లాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఉచితంగా పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శేషారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సురేశ్ గుప్తా, వెంకట్, జోగినాథ్, శంకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

కొల్చారం(నర్సాపూర్): పదో తరగతి పరీక్షలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపీపీ మంజుల పేర్కొన్నారు. మండలంలోని ఎనగండ్ల, మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు మండల బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు సంతోష్ రావు సౌజన్యంతో పరీక్ష సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో రంగంపేట పీఏసీఎస్ వైస్ చైర్మన్ మల్లేశం, మండల అధ్యక్షుడు గౌరీ శంకర్‌గుప్తా, సాయిబాబాగౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా



కామారంతండాలో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్న జీపీ సిబ్బంది

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని కామారం గోప్యాతండాలో నీటి సమస్యను అధిగమించేందుకు గ్రామ పంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. కాళేశ్వరం కాల్వ పనులతో మిషన్ భగీరథ నీటి సరఫరా పైప్‌లైన్ డ్యామేజ్‌తో తండాకు నీటి సమస్యలు అధికమయ్యాయి. దీంతో బోరు ద్వారా నీటిని వాడుకుంటున్న తండావాసులకు బోరుమోటార్ పాడైపోవడంతో నీటి సమస్య నెలకొంది. వారంలో మూడు సార్లు సింగిల్ ఫేజ్ మోటార్ కాలిపోయిందని, దీంతో గిరిజనులకు తాగునీటి అవసరాల కోసం ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్న గ్రామ కార్యదర్శి స్వర్ణలత తెలిపారు.

మండల అభివృద్ధికి నిధులు మంజూరు



కస్తూర్బా పాఠశాలలో హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

చేగుంట(తూప్రాన్): మండల అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసంపూర్తి షాపింగ్ కాంపెక్స్ నిర్మాణానికి రూ.50 లక్షలు, కస్తూర్బా బాలికల హాస్టల్ భవన నిర్మాణానికి రూ.2కోట్ల 40 లక్షలు, చేగుంటలో మూత్రశాలల నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. వీటితో పాటు మండలంలోని పలు గ్రామాల్లో అసంపూర్తి పనులకు నిధులు మంజూరీ చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వడ్ల నవీన్, ఎంపీటీసీ వెంకటలక్ష్మి, మాజీ సర్పంచ్ భాస్కర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్‌కుమార్, నాయకులు విజయపాల్ రెడ్డి, స్టాలిన్, నర్సింలు, బాలరాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల యూనిఫాం కుట్టడంపై అవగాహన



మాట్లాడుతున్న ఐకేపీ ఏపీఎం గోపాల్

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు యూనిఫాం కుట్టడంపై మహిళా సమాఖ్య సభ్యులకు శుక్రవారం ఐకేపీ ఏపీఎం గోపాల్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక స్త్రీశక్తి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో వారికి పాఠశాలలో యాజమాన్య హక్కులతో, విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యూనిఫాం కుట్టడంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం వరకు విద్యార్థులకు యూనిఫాంలు కుట్టి అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు ఫౌజియా, సీసీలు నిరంజన్, యోహాన్, సునీత, సిబ్బంది స్వరూప, సాయిరెడి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నర్సాపూర్: మండలంలోని మంగళపర్తి గ్రామానికి చెందిన ఇద్దరు మాజీ సర్పంచ్‌లు బీఆర్ఎస్ నుంచి శుక్రవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, పార్టీ వెల్దుర్తి మండలాధ్యక్షుడు మహేశ్‌రెడ్డి, పార్టీ నాయకులు నరేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మల్లేశ్, షఫీ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్ర యూత్ నూతన కార్యవర్గం

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని రాఘవేంద్ర యుజవన సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా మోహన్, ప్రధాన కార్యదర్శిగా గంగాధర్, సహాయ కార్యదర్శులుగా వెంకటేష్, అనిల్‌కుమార్, కోశాధికారిగా నవదీప్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ప్రశాంత్, అజయ్, అంజన్‌కుమార్‌గౌడ్, నవకాంత్, రంజిత్‌కుమార్, మనేందర్, నాగరాజు, గణేశ్, భాను, ప్రసాద్, లక్ష్మీనారాయణ, నాగరాజులను ఎన్నుకున్నారు.

విశ్రాంత ఉద్యోగులకు డీఏ చెల్లించండి

చేగుంట(తూప్రాన్): విశ్రాంత ఉద్యోగులకు డీఏ చెల్లించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం మండలాధ్యక్షుడు కర్నం నర్సింలు అన్నారు. చేగుంటలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు నాలుగు విడతల్లో రావాల్సిన డీఏ ఇంతవరకు ఒక్క విడత కూడా ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే డీఏ అందించేలా చొరవను చూపించాలని కోరారు.

జేబీఎస్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలి



లక్ష్మణ్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని అజ్జమర్రి గ్రామం నుంచి సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ.. అజ్జమర్రి మాజీ సర్పంచ్ పరశురాంరెడ్డి, నర్సాపూర్ ఆర్టీసీ డిపో సూపరిండెంట్ లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం ఈ సందర్భంగా పరశురాంరెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని అజ్జమర్రి, బండపోతుగల్, ఫైజాబాద్ గ్రామాలకు నైట్ అల్ట్ బస్సు ఉండాలని, ఉదయం సమయంలో జేబీఎస్‌కు వెళ్లేలా బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ బస్సు సౌకర్యం కోసం మూడు గ్రామాల ప్రజల నుంచి సుమారు 100 సంతకాలు సేకరించి సూపరిండెంట్‌కు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఫైజాబాద్ మాజీ సర్పంచ్ రాజునాయక్, ఉపసర్పంచ్ గోపాల్‌రావు, బాల్‌రాజు పాల్గొన్నారు.

గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన



మాట్లాడుతున్న కవిత, నాగమణి

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని చండూర్ ఉన్నత పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ మెదక్ జిల్లా, ఆధ్వర్యంలో శుక్రవారం బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ప్రొజెక్టర్ ద్వారా బాల్య వివాహాలు, ఫోక్సో చట్టం తదితర వాటిని చూపించారు. ఈ సందర్భంగా జెండర్ స్పెషలిస్ట్ కవిత మాట్లాడుతూ.. సుకన్య సమృద్ధి యోజన పథకం, భవిష్యత్‌లో దాని ఉపయోగాలు, బాల్య వివాహాలు, వాటి వల్ల జరిగే నష్టాలు, అక్రమ మానవ రవాణా, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఉమెన్, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, 181, 100 కాల్స్ గురించి వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది నాగమణి, రమేశ్, ఉపాధ్యాయ సిబ్బంది హరిసింగ్, మోహన్, వెంకటస్వామి, రతన్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణ పనులు షురూ



మున్సిపాలిటీ కార్యాలయ ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

నర్సాపూర్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం చుట్టు ప్రహరీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యాలయానికి గోడ లేనందున సామాగ్రికి భద్రత లేకపోవడంతో పాటు రాత్రి పూట అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారుతుందని వాపోయారు. దీంతో వాటిని నివారించేందుకు ప్రహరీ నిర్మాణ పనులు చేపట్టినట్లు చెప్పారు. ప్రహరీ నిర్మాణానికి రూ.ఏడున్నర లక్షలు కేటాయించినట్లు చెప్పారు. కాగా కసాయి వధశాలను చైర్మన్ పరిశీలించి నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా రాయరావు చెరువు కట్ట సుందరీకరణ పనులు సైతం ఆయన ప్రారంభించారు. ఆయన వెంట కౌన్సిలర్లు యాదగిరి, రాంచందర్, కమిషనర్ జైత్‌రాం నాయక్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి



ముస్లాపూర్ రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

అల్లాదుర్గం(మెదక్): వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి చెప్పారు. శుక్రవారం మండల పరిధిలోని ముస్లాపూర్ గ్రామంలో నేషనల్ హైవే సిబ్బందితో కలిసి రోడ్డు నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 161 జాతీయ రహదారి ముస్లాపూర్ ప్రాంతంలో ఇటీవల రాంగ్ రూట్ ప్రయాణంతో రోడ్డు ప్రమాదాలు జరిగి నిండు ప్రాణాలు బలైన సంఘటనలు గుర్తు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శేషారెడ్డి, నర్సింలు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ 18న తైబజార్, పశువుల సంతకు వేలం

తూప్రాన్: పట్టణంలో ఈనెల 18న 2024- 25 ఆర్థిక సంవత్సరానికి తైబజార్, పశువుల సంతకు వేలం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఖాజా మొహిజొద్దీన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు సోమవారం ఉదయం 11 గంటలలోపు మున్సిపల్ కార్యాలయంలో 94404 02721 నంబరును సంప్రదించాలని సూచించారు.

◆ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని అజ్జమర్రి గ్రామంలో శుక్రవారం ఎంఎన్ఆర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని డాక్టర్ రూపాలి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైద్యశిబిరానికి వచ్చిన రోగులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి, అవసరమైన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. చికిత్స అవసరమున్న రోగులను ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించి, ఎంఎన్ఆర్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరుశరాంరెడ్డి, వైద్యులు నీతూ, అనిత, స్పందన, సుహాశ్రిత, పీఆర్ఓ బేతయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ దుర్గమ్మ ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

పెద్దశంకరంపేట(మెదక్): వచ్చే నెల ఏప్రిల్ 4 నుంచి 9 వరకు నిర్వహించే దుర్గమ్మ ఆలయ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆలయ ఆవరణలో దుర్గమ్మ నూతన విగ్రహ ప్రతిష్ఠ, ఉత్సవాల ఆహ్వాన పత్రికను గ్రామపెద్దలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మురళిపంతులు, సుభాష్‌గౌడ్, జశ్వంత్, జోడు రవి, నీలకంఠి విఠల్, చాకలి నారాయణ, సత్యనారాయణ, బాయికాడి నర్సింలు, లక్ష్మణ్, సీతారం, పున్నయ్య, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

◆ మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

నిజాంపేట(మెదక్): మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుపడ్డ వారికి ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలను నడపొద్దన్నారు. ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. రెండేళ్లుగా డ్రంకెన్‌డ్రైవ్ మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి కౌన్సెలింగ్ నిర్వహించి, కోర్టుకు హాజరు పరిచామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సునీత, కానిస్టేబుల్ సాయిబాబా, సోహెల్, వినోద్, లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ ఇద్దరిపై కేసు నమోదు

కౌడిపల్లి(నర్సాపూర్): విద్యుత్ స్తంభం ధ్వంసం చేసిన ఇద్దరిపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ రంజిత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని భుజిరంపేట పంచాయతీ వెంకటాపూర్(బి) గ్రామానికి చెందిన డాకె శ్రీనివాస్, డాకె శ్రీశైలం శుక్రవారం గ్రామ సమీపంలో ఎర్రమట్టితండాకు వెళ్లే దారిలో 11కేవీ విద్యుత్ స్తంభం స్టేవైర్ (బిర్రువైర్)ను తెంపివేసి దాన్ని 11కేవీ విద్యుత్ సరఫరా అయ్యే వైర్లపై పడేశారు. దీంతో విద్యుత్ సరఫరా బంద్ అయింది. దీంతో ఆగకుండా విద్యుత్ స్తంభాన్ని మధ్యకు విరగొట్టారు. దీంతో పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వ ఆస్తి ధ్వంసం చేయడంతో గ్రామ లైన్‌మెన్ ఎండీ యాదుల్‌బాబు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

◆ ముగిసిన ఒకేషనల్ పరీక్షలు

మెదక్ కలెక్టరేట్: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ఒకేషనల్ బ్రిడ్జి కోర్స్- 1 పరీక్షలు శుక్రవారం జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. మొదటి సంవత్సర పరీక్షలో ఒకేషనల్ విభాగంలో 344 గానూ 321 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. జిల్లాలో హాజరుశాతం 93 శాతంగా నమోదైంది. బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల తూప్రాన్ పరీక్షల కేంద్రాలను ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ, అల్లాదుర్గంలోని పరీక్షల కేంద్రాలను జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు శశిధర్, అశోక్ పర్యవేక్షించారు.